క్లుప్తంగా

వసతులు కల్పించాలి



కంచికచర్ల : మండలంలోని పరిటాల, కంచికచర్ల, కీసర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం నందిగామ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు నరేందర్‌సింగ్ బాలి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్‌రోజున విద్యుత్ నిరంతరాయంగా ఉండాలని, ఫ్యాన్లు పనిచేసేలా చూడాలన్నారు. తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . షామియానాలు కూడా వేయించాలన్నారు. అధికశాతం పోలింగ్ జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ వి.సుస్వాగతం, ఎన్నికల పరిశీలకులు నరేందర్ సింగ్‌బాలికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీటీ నాగుల్‌మీరా, ఆర్ఐ సుబ్రహ్మణ్యం పాఠశాల హెచ్ఎం శాస్త్రి, బీఎల్వోలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన

నందిగామ: అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నరేందర్‌సింగ్ బాలి సూచించారు. నందిగామ, మైలవరం, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి గురువారం నందిగామ మండలంలోని ఐతవరం, అంబారుపేట, చందాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఎన్నికల కోసం సిద్ధం చేస్తున్న ఈవీఎంలను పరిశీలించారు. ఆయన వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు, ఏసీపీ డాక్టర్ రవి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మత్తులు



నందిగామ: మున్నేరు నుంచి నందిగామ పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ మరమ్మతులకు గురికావడంతో మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతుపనులు పూర్తిచేశారు. మరమ్మతుపనులు పూర్తయ్యే వరకు పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు కమిషనర్ హేమమాలిని తెలిపారు.

భారీగా మద్యం పట్టివేత



వీరులపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ రవికిరణ్ హెచ్చరించారు. తెలంగాణా నుంచి అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 908 మద్యం సీసాలను వీరులపాడు ఎస్ఐ మహాలక్ష్మణుడు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం ఏసీపీ విలేకరులతో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినట్లు చెప్పారు. నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్‌తో కలిసి మద్యాన్ని పట్టుకున్న ఎస్ఐ మహాలక్ష్మణుడిని అభినందించారు. హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, నాగేశ్వరరావు, కానిస్టేబుళ్లు రాకేష్, సుల్తాన్, శ్రీనివాస్ నాయక్, నరసింహ, ఇస్మాయిల్, హోంగార్డు నాగేశ్వరరావుకు రివార్డులు అందించారు. నిందితులు రాయల లలితమ్మ, గొట్టుముక్కలకు చెందిన బండ్లమూడి శ్రీనులపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

నందిగామ పట్టణంలో..

నందిగామ: కోదాడ ప్రాంతం నుంచి నందిగామకు ఓ స్కూటీపై తరలిస్తున్న 100 మద్యం సీసాలను నందిగామ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు. ఈసందర్భంగా ఏసీపీ బి.రవికిరణ్ విలేకరులతో మాట్లాడుతూ అక్రమ మద్యం తరలించే వాళ్ళు ఎట్టి పరిస్థితులలోనూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ఇన్‌స్పెక్టర్ హనీష్, ఎస్సై పండు దొర, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.2.45 లక్షలు సీజ్

నందిగామ: సరైన ధ్రువీకరణపత్రాలు లేకుండా బైక్‌పై తరలిస్తున్నరూ.2.45లక్షల నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం గురువారం రాత్రి నందిగామ శివారులో స్వాధీనం చేసుకుంది. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ప్రతినిధి కరిముల్లా తెలిపిన సమాచారం మేరకు..గంటా లక్ష్మణ్ అనే వ్యక్తి రాత్రి 11గంటల సమయంలో బైక్‌పై నందిగామ నుంచి మునగచర్ల వైపు వెళ్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు తనిఖీ చేసి అతని వద్ద రూ.2.45లక్షలు నగదు ఉన్నట్లు గుర్తించారు. నగదుకు సంబంధించి అతను సరైన ధ్రువీకరణపత్రాలు చూపించకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు.

పింఛన్..పరేషాన్

- ఈనెలలోనూ తప్పని పింఛన్ కష్టాలు
- బ్యాంక్‌లు వద్ద పండుటాకుల పడిగాపులు
- చంద్రబాబు తీరే కారణమని మండిపాటు
- తమ ఉసురు చంద్రబాబాబుకు తప్పక తగులుతుందంటూ శాపనార్థాలు



జగ్గయ్యపేట ఆంధ్రాబ్యాంకులో పింఛన్ తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులు

పెనుగంచిప్రోలు/నందిగామ/కంచికచర్ల/జగ్గయ్యపేట/వీరులపాడు : ఈ ఏడాది మార్చి వరకు సచివాలయ వలంటీర్ ద్వారా ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటివద్దనే పింఛన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు, వితంతవులుకు రెండు నెలలుగా పింఛన్ కష్టాలు తప్పడం లేదు. పింఛన్లను సచివాలయం పరిధిలోని వలంటీర్లు పంపిణీ చేయకుండా చూడాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటు ఆయన అనుయాయులు డెమోక్రసీ ఫర్ సిటిజన్ ఫోరం పేరుతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో మార్చి నెలాఖరులో పింఛన్లను వలంటీర్లు పంపిణీ చేయవద్దంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది. దీంతో ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్దనే పింఛన్ పంపిణీ చేపట్టడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర అవస్థలుపడ్డారు. ప్రతినెలా ఒకటోతేదీనే అందే పింఛన్ కాస్తా ఏప్రిల్ నెలలో ఆరోతేదీ వరకు కొనసాగింది. పింఛన్ నగదు పలువురికి ఐదోతేదీ వరకు అందకపోవడం, పింఛన్ కోసం సచివాలయాలకు వెళ్లివచ్చే క్రమంలో అవస్థలుపడటం, ఇక పింఛన్ నగదు అందదేమోననే దిగులుతో ఏప్రిల్ నెలలో 32మంది వృద్ధులు మృతిచెందారు. ఈ మరణాలన్నింటికీ టీడీపీ, చంద్రబాబే నిర్వాకమే కారణమనే విమర్శలు వెల్లువెత్తడంతోపాటు ఈ విషయం ఎన్నికల్లో తమకు ఎక్కడ బూమరాంగ్ అవుతుందోనని ఆందోళన చెందిన చంద్రబాబు, టీడీపీ నాయకులు కొత్త డ్రామకు తెరతీశారు. మే నెల పింఛన్‌ను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలంటూ చంద్రబాబు, డెమోక్రసీ ఫర్ సిటిజన్ ఫోరం తరఫున నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎన్నికల కమిషన్ సైతం లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా వారి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ నగదు జమచేయాలని అధికారులను ఆదేశించింది. దివ్యాంగులు, నడవలేనిస్థితిలో ఉన్న వృద్ధులకు ఇళ్లవద్ద పింఛన్ అందజేయాలని సూచించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు పింఛన్ నగదును ఆయా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. అయితే బ్యాంకుఖాతాల్లో జమ అయిన నగదును తీసుకోవడం పింఛన్‌దారులకు కొత్త కష్టాలను తెచ్చిపెట్టిందని చెప్పవచ్చు.

25వేల మందికి బ్యాంకు ఖాతాల్లోనే జమ..

జగ్గయ్యపేట మండలంలో 10,564 మంది పింఛన్‌దారులు ఉండగా వీరికి ప్రతినెలా రూ.3.10 కోట్లు పింఛన్ సొమ్ము అందుతుంది. ఈనెలలో 8,530 మంది లబ్ధిదారుల నగదును బ్యాంకు ఖాతాల్లో జమచేయగా, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులతోపాటు వికలాంగులకు కలిపి 2034 మందికి ఇళ్లవద్దనే పింఛన్ అందజేస్తున్నారు. జగ్గయ్యపేట టౌన్‌లో 2461మందికి, పెనుగంచిప్రోలు మండలంలో 6862మందికి, వత్సవాయి మండలంలో 7655మంది లబ్ధిదారులకు నగదును బ్యాంకులో జమచేశారు. జగ్గయ్యపేట పట్టణంలో 2525 మందికి, పెనుగంచిప్రోలు మండలంలో 1809 మందికి, వత్సవాయి మండలంలో 2151మంది పింఛన్ దారులకు సచివాలయ సిబ్బంది నేరుగా పింఛన్ పంపిణీ చేస్తున్నారు. నియోజకవర్గంలో ఇలా 25058మంది లబ్ధిదారులకు పింఛన్‌ను బ్యాంకు ఖాతాల్లో జమచేయడంతో ఆనగదు తీసుకునేందుకు వీరంతా ఆయా బ్యాంకుల వద్ద పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల మండలంలో 10,679మంది పింఛన్ దారులు ఉండగా 8,218మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లోనే పింఛన్ నగదు జమచేశారు. పింఛన్ నగదు కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని వృద్ధులు వాపోతున్నారు. గతంలో వలంటీర్లు పొద్దేనే ఇంటికి వచ్చి పింఛన్ అందజేయగా, చంద్రబాబు నిర్వాకం కారణంగా రెండునెలలుగా పింఛన్ కోసం తాము పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావని వృద్ధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాడు బాబు జమానాలో ఇదే దుస్థితి..

గత చంద్రబాబు పాలనలో పింఛన్ కోసం పడిన అవస్థలే ఈ రెండునెలలుగా పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. బ్యాంకు ఖాతాల్లో జమ అయిన నగదును తీసుకునేందుకు లబ్ధిదారులు గురువారం ఆయా బ్యాంకులు, ఖాతాదారుల సేవా కేంద్రాలు, ఏటీఏంల వద్ద బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండలేక అవస్థలుపడ్డారు. మండుటెండల్లో గంటల తరబడి వేచి ఉండలేక నీరసించిపోయారు. రెండు నెలలుగా పింఛన్‌దారులు పడరానిపాట్లు పడుతూ తమకు ఈదుస్థితి కల్పించిన చంద్రబాబుకు తమ ఉసురు తప్పక తగులుతుందంటూ శాపనార్థాలు పెడుతున్నారు.



పెనుగంచిప్రోలులో బ్యాంక్ వద్ద వేచి ఉన్న పింఛన్ దారులు



నందిగామ మండలం రామిరెడ్డిపల్లిలో బ్యాంకు వద్ద వేచి పింఛన్‌దారులు



పింఛనుదారులతో కిటకిటలాడుతున్న వీరులపాడు కెనరా బ్యాంకు బ్రాంచి

మండల కేంద్రానికి రావాల్సి వచ్చింది..



మళ్లీ పాతరోజులు తెచ్చారు. పింఛన్ కోసం రెండురోజులుగా పెనుగంచిప్రోలుకు మండుటెండలో ఆటోలో పడి రావాల్సి వస్తోంది. చక్కగా వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము చేతిలో పెడుతుండగా, రెండునెలలుగా అవస్థలు తప్పడం లేదు.

–వడ్లమూడి గురునాథం, సుబ్బాయిగూడెం

రెండుసార్లు బ్యాంక్ వద్దకు..



బ్యాంక్ ఖాతాలో డబ్బులు పడ్డాయి. కానీ బ్యాంకు ఖాతా ఫోన్ నంబర్‌కు లింక్ కాలేదని అంటున్నారు. నడవలేని పరిస్థితిలో రెండుసార్లు బ్యాంక్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు పుణ్యమా అని రెండునెలల నుంచి పింఛన్ కష్టాలు తప్పటం లేదు.

పులికొండ పిచ్చయ్యాచారి, పెనుగంచిప్రోలు

మా ఊళ్లో బ్యాంక్ లేదు..



మా ఊళ్లో బ్యాంక్ లేదు. బ్యాంక్‌లో పింఛన్ డబ్బులు పడ్డాయని మెసేజ్ వచ్చింది. ఒక బ్యాంక్ ఖాతా జగ్గయ్యపేట, మరో ఖాతా పెనుగంచిప్రోలు ఎస్‌బీఐలో ఉంది. వలంటీర్లు ఇస్తున్నప్పుడు బాగుంది. కాని ఇప్పుడు మండుటెండలో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నా పెనుగంచిప్రోలు రావాల్సి వచ్చింది.

–వీరభద్రరావు, శనగపాడు



నందిగామలోని ఖాతాదారుల సేవాకేంద్రం వద్ద వేచి ఉన్న పింఛన్‌దారులు

మేలు జరిగితేనే ఓటెయ్యండి

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కంచికచర్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఈ ఐదేళ్లలో మేలు జరిగితేనే తిరిగి తమకు ఓటెయ్యాలని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ప్రజలను కోరారు. మండలంలోని శౌరీ అమరవరం, వేములపల్లి, గొట్టుముక్కల, పెండ్యాల గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారచు. డాక్టర్ జగన్ మోహనరావుకు ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి దీవించారు. డాక్టర్ జగన్‌మోహనరావుపై అభిమానంతో ఎస్.అమరవరంలో రైతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్లబండిపై ఆయన గ్రామంలోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి ఈ ఐదేళ్లలో తాను చేసిన కృషిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా అందరికీ పథకాలు అందించినట్లు తెలిపారు.

పెండ్యాలలో బైక్‌ర్యాలీ..

డాక్టర్ జగన్‌మోహనరావు ఎన్నికల ప్రచారం నేపథ్యంలో పెండ్యాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది బైక్‌లతో ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. పెండ్యాల చేసిన అభివృద్ధిని డాక్టర్ జగన్‌మోహనరావు గ్రామస్తులకు వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, వైస్ఎంపీపీ బండి మల్లికార్జునరావు, నాయకులు కోదాటి రామకృష్ణ, షేక్ ఖాజాపాషా, పీర్‌సామియా, చాంద్‌బహుదూర్, కోదాటి సీతారాం , గుదే అక్కారావు, గుదే శివయ్య, మంగలపూడి కోటిబాబు, మంగలపూడి సన్నీ, ఆలోకం శ్రీనివాసరావు, ఉయ్యూరు వెంకటరెడ్డి, ఉయ్యూరు నర్సిరెడ్డి, మల్లారెడ్డి, నల్లవు శ్రీనివాసరావు, పాపట్ల స్వామి, వేల్పుల రమేష్, పరిటాల రాము పాల్గొన్నారు.



డాక్టర్ జగన్‌మోహనరావుకు హారతి ఇచ్చి ఆశీర్వదిస్తున్న మహిళలు

చంద్రబాబును నమ్మేస్థితిలో జనం లేరు

విప్ ఉదయభాను

తాళ్లూరు/మాచినేనిపాలెం(వత్సవాయి): టీడీపీ అధినేత చంద్రబాబు తనపాలనాలో ప్రజల కోసం ఈ మేలు చేశాను అని కూడా చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారని ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను ఎద్దేవా చేశారు. తనపాలనలో మీ ఇంట్లో మేలు జరిగితేనే ఓటు వేయండని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధైర్యంగా ప్రజలను అడుగుతున్నారని, చంద్రబాబుకు దమ్ముంటే తనపాలన నచ్చితే ఓటెయ్యండి అని ప్రజలను అడగాలని సవాల్ విసిరారు. మండలంలోని తాళ్లూరు, మాచినేనిపాలెం గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల మహిళలు ఆయనకు హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ చంద్రబాబు మరోమారు ప్రజలను మోసం చేసేందుకు ఆచరణకు సాధ్యంకాని హామీలను గుప్పిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు మాటలకు మోసపోయే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రచారంలో ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యదర్శి గాదెల రామారావు, కనకదుర్గ అమ్మవారి ఆలయ డైరెక్టర్ నంబూరి రవి, సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవి, రంగిశెట్టి ముత్తయ్య, నలజాల నారాయణ, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపూడి గాంధీ, మాచినేనిపాలెం సర్పంచ్ కర్నాటి రాధాకుమారి, ఉపసర్పంచి ధీరావత్ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాచినేనిపాలెంలో మాట్లాడుతున్న విప్ ఉదయభాను

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన నాయకుడు మడుపు శివరామయ్య తెలుగుదేశంపార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తన నివాసంలో గురువారం శివరామయ్యకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరికీ తాను అండగా ఉంటానని, పార్టీ విజయానికి కృషిచేయాలని విప్ సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు అందరూ ఆకర్షితులవుతూ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ పేట మండల కమిటీ అధ్యక్షుడు మండవ శ్రీనివాసగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ గెలుపు కోరుతూ ప్రచారం



పెనుగంచిప్రోలులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ నాగమణి, రామారావు, నాయకులు



కంచికచర్లలో ప్రచారం చేస్తున్న సురేష్‌బాబు, నాయకులు



జయంతి గ్రామంలో ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

కంచికచర్ల : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని) విజయాన్ని కోరుతూ ఆపార్టీ కంచికచర్ల పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు ఆధ్వర్యంలో గురువారం కంచికచర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వారిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, గుగులోతు ఇందిర, బండారుపల్లి నాగపుష్పలీల, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, నాయకులు దాసరి రాజా, దేవరకొండ గురవయ్య, వేల్పుల శ్రీనివాసరావు, అమర్లపూడి యోహాన్, దాదె బుచ్చిబాబు, పొన్నపల్లి శ్రీనివాసరావు, నారిశెట్టి శ్రీనివాసరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు మేకల బాబు, యర్రంశెట్టి బాలయ్య, బడేటి మల్లి, గ్రంధి ఆదిత్య, మాడుగుల సామ్యేలు, శేషం మధుబాబు, ఆంజనేయులు, తంగిరాల సృజనీకుమార్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని 7వవార్డు చింతల తోపు ప్రాంతంలో సామినేని ఉదయభాను సతీమణి విమలాభాను, ఆయన సోదరి చాముండేశ్వరి(బేబి) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా ఉదయభానును, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సలాది సూరిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఉదయభాను, కేశినేని శ్రీనివాస్‌ల గెలుపు కోరుతూ జగ్గయ్యపేట పట్టణంలోని ఆయా పోలింగ్‌బూత్‌ల పరిధిలో వైఎస్సార్ సీపీ పోలింగ్‌బూత్ కన్వీనర్లు, నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

పెనుగంచిప్రోలులో...

పెనుగంచిప్రోలు: జగ్గయ్యపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభానును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి అన్నారు. గ్రామంలోని 3,4 వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేశినేని నాని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభానును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, ఎంపీటీసీ సభ్యులు జంగం వీరమ్మ, చాట్ల సుశీల, కాకాని స్రవంతి, ట్రేడ్ యూనియన్ నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, నాయకులు బొమ్మి రాణి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జయంతి గ్రామంలో..

వీరులపాడు:ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే ప్రజలకు మంచి జరుగుతుందని సర్పంచి మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. జయంతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా జగన్ మోహనరావు, ఎంపీగా కేశినేని నానిని గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు జంగా కోటిరెడ్డి, ఇప్పల కృష్ణారెడ్డి, సాంబిరెడ్డి, మారపాక శ్రీనివాసరావు పాల్గొన్నారు.